# రీజనింగ్ అండ్ మెంటల్ ఎబిలిటీ

## లాజికల్ డయాగ్రమ్స్

**వివిధ పోటీ పరీక్షల్లో జనరల్ స్టడీస్‌లో భాగంగా మెంటల్ ఎబిలిటీలో 'లాజికల్ రీజనింగ్' నుంచి లాజికల్ డయాగ్రమ్స్ అంశంపై ప్రశ్నలు వస్తాయి. ఈ ప్రశ్నల ద్వారా అభ్యర్థిలో తార్కిక శక్తిని, నిర్ణయాలు తీసుకోగల శక్తిని పరిశీలిస్తారు.**

లాజికల్ డయాగ్రమ్స్‌లో భాగంగా కొన్ని పదాలు లేదా వాక్యాలు ఇచ్చి, వాటి కింద కొన్ని చిత్రాలు ఇస్తారు. ఇచ్చిన పదాలను సంబంధిత బొమ్మలకు అనువర్తింపజేసి సరైన సమాధానం కనుక్కోమంటారు. విశ్లేషణ ద్వారా వీటికి జవాబులు గుర్తించవచ్చు. జాగ్రత్తగా పరిశీలిస్తే సమాధానం రాబట్టడం సులువే. అభ్యర్థుల్లో అవగాహన కోసం ఈ అంశంపై వచ్చే ప్రశ్నలను రెండు రకాలుగా విభజించవచ్చు.

### TYPE – I

సాధారణంగా ఈ అంశంలో ఏవైనా మూడు పదాలు ఇస్తారు. ఉదా: పురుషులు, మహిళలు, ఉద్యోగులు, డాక్టర్లు, నిరక్షరాస్యులు, జంతువులు, సహజ సంఖ్యలు, సరి సంఖ్యలు మొదలైనవి.

ఇచ్చిన మూడు పదాల మధ్య సంబంధాన్ని కనుక్కుని, వాటికి అనుబంధంగా ఇచ్చిన ఆయా చిత్రాల్లో సరైన జవాబును గుర్తించాలి.

**మాదిరి – 1:** జంతువులు, కుక్కలు, పిల్లులు

ఎ)  బి)  సి)  డి) 

**జవాబు:** ఎ

**వివరణ:** కుక్కలు, పిల్లులు రెండూ జంతువుల్లో భాగమే. కానీ ఈ రెండూ వేర్వేరు జాతులు కాబట్టి సరైన చిత్రం ఆప్షన్ ఎ అవుతుంది.




**మాదిరి – 2:** రాజకీయ నాయకులు, ఉద్యోగులు, చిన్న పిల్లలు.

ఎ)  బి)  సి)  డి) 

**జవాబు:** బి

**వివరణ:** పై మూడూ ఒకదానికొకటి సంబంధం లేనివి. కాబట్టి సరైన చిత్రం:



**మాదిరి – 3:** సాధు జంతువులు, కుక్కలు, పిల్లులు.

ఎ)  బి)  సి)  డి) 

**జవాబు:** సి

**వివరణ:** అన్ని కుక్కలు లేదా అన్ని పిల్లులూ సాధు జంతువులు కావు. కుక్కలు, పిల్లుల్లో కొన్ని మాత్రమే సాధు జంతువులు కాబట్టి సరైన చిత్రం:




**మాదిరి – 4:** ఆంధ్రప్రదేశ్, అమరావతి, న్యూదిల్లీ

ఎ)  బి)  సి)  డి) 

**జవాబు:** సి

**వివరణ:** ఆంధ్రప్రదేశ్‌లో అమరావతి అంతర్భాగం. కానీ న్యూదిల్లీకి ఈ రెండింటితో సంబంధం లేదు. కాబట్టి సరైన చిత్రం:




**మాదిరి – 5:** భారతదేశం, ఆంధ్రప్రదేశ్, అమరావతి

ఎ)  బి)  సి)  డి) 

**జవాబు:** బి

**వివరణ:** భారతదేశంలో ఒక భాగం ఆంధ్రప్రదేశ్, ఆంధ్రప్రదేశ్‌లో ఒక భాగం అమరావతి కాబట్టి సరైన చిత్రం:




**మాదిరి – 6:** పురుషులు, తండ్రులు, డాక్టర్లు

ఎ)  బి)  సి)  డి) 

**జవాబు:** డి

www.eenadupratibha.net

**వివరణ:** తండ్రులందరూ పురుషులే. కొంతమంది పురుషులు, కొంతమంది తండ్రులు డాక్టర్లుగా ఉండవచ్చు. కాబట్టి సరైన చిత్రం:




**మాదిరి – 7:** నేరగాళ్లు, జేబుదొంగలు, హంతకులు

ఎ)  బి)  సి)  డి) 

**జవాబు:** సి

**వివరణ:** జేబుదొంగలందరూ నేరగాళ్లే. అలాగే హంతకులందరూ నేరగాళ్లే. జేబుదొంగల్లో కొంతమంది హంతకులుంటారు. హంతకుల్లో కొంతమంది జేబుదొంగలుంటారు. కాబట్టి సరైన చిత్రం:




**మాదిరి – 8:** పెంపుడు జంతువులు, పెంపుడు కుక్కలు, కుక్కలు

ఎ)  బి)  సి)  డి) 

**జవాబు:** సి

**వివరణ:** పెంపుడు కుక్కలన్నీ పెంపుడు జంతువులే. పెంపుడు కుక్కలన్నీ కుక్కలే. పెంపుడు జంతువుల్లో కొన్ని కుక్కలుంటాయి. కాబట్టి సరైన చిత్రం.




**మాదిరి – 9:** బాలికలు, ఆటగాళ్లు, గాయకులు

ఎ)  బి)  సి)  డి) 

**జవాబు:** డి

**వివరణ:** బాలికల్లో కొంతమంది ఆటగాళ్ళు, కొంతమంది గాయకులు ఉంటారు. ఆటగాళ్ళలో కొంతమంది బాలికలు, కొంతమంది గాయకులు ఉంటారు. అలాగే గాయకుల్లో కొంతమంది బాలికలు, కొంతమంది ఆటగాళ్ళు ఉంటారు కాబట్టి సరైన చిత్రం




www.eenadupratibha.net
www.eenadupratibha.net

## TYPE – II

ఒక చిత్రపటంలో త్రిభుజం, చతురస్రం, దీర్ఘచతురస్రం, వృత్తం లాంటి వాటిలో ఏవైనా మూడు లేదా నాలుగు అంశాలు ఇస్తారు. ఒక్కో అంశం కుటుంబాన్ని తెలుపుతుంది. ఈ చిత్రాల్లో అంకెలు లేదా ఆల్ఫాబెట్స్ ఇస్తారు. అభ్యర్థి ముందుగా చిత్రపటాన్ని పరిశీలించి ప్రశ్నలకు సమాధానాలు గుర్తించాలి.

**మాదిరి – 1:** కింది చిత్రంలో పొడవైనవారిని – త్రిభుజం, అక్షరాస్యులను – చతురస్రం, జర్నలిస్టులను – వృత్తం, మహిళలను – దీర్ఘచతురస్రం సూచిస్తాయి. చిత్రాన్ని పరిశీలించి, కింది ప్రశ్నలకు సమాధానాలు గుర్తించండి.




**1.** జర్నలిస్టులు కాని పొడవైన మహిళా అక్షరాస్యులను సూచించేది?

ఎ) j    బి) h    సి) i    డి) a

**జవాబు:** సి

**వివరణ:** జర్నలిస్టులు కాకూడదంటే వృత్తం లోపల ఉండకూడదు. పొడవైన మహిళా అక్షరాస్యులు అంటే త్రిభుజం, దీర్ఘచతురస్రం, చతురస్రంలో ఉండాలి. వృత్తంలో లేకుండా త్రిభుజం, దీర్ఘచతురస్రం, చతురస్రంలో ఉండాలి. కాబట్టి జర్నలిస్టుకాని పొడవైన మహిళా అక్షరాస్యులను i సూచిస్తుంది.

**2.** పొడవైన మహిళా నిరక్షరాస్యులను సూచించేది?

ఎ) j    బి) h    సి) c    డి) a

**వివరణ:** నిరక్షరాస్యులు అంటే చతురస్రం లోపల ఉండకూడదు. పొడవైన మహిళ అంటే త్రిభుజం, దీర్ఘచతురస్రం లోపల ఉండాలి. చతురస్రంలో లేకుండా త్రిభుజం, దీర్ఘచతురస్రంలో ఉన్న అక్షరం 'h'. కాబట్టి పొడవైన మహిళా నిరక్షరాస్యులను 'h' సూచిస్తుంది.

**మాదిరి – 2:**




**1.** విద్యావంతులై గ్రామీణులు కాని ఓటర్లను సూచించే సంఖ్య?

ఎ) 4    b) 5    c) 7    d) 6

**జవాబు:** ఎ

**వివరణ:** విద్యావంతులు అంటే వృత్తం లోపల ఉండాలి. ఓటర్లు అంటే దీర్ఘచతురస్రం లోపల ఉండి గ్రామీణులు కాకూడదు. అంటే చతురస్రంలో ఉండకూడదు. చతురస్రంలో లేకుండా వృత్తం, దీర్ఘచతురస్రంలో ఉండే సంఖ్య '4'. కాబట్టి విద్యావంతులైన గ్రామీణులు కాని ఓటర్లను సూచించేది '4'.

**2.** ఓటర్లు కాని గ్రామీణ విద్యావంతుల సంఖ్య?

ఎ) 3    బి) 2    సి) 7    డి) 6

**జవాబు:** బి

**వివరణ:** ఓటర్లు కాకూడదు అంటే దీర్ఘచతురస్రంలో ఉండకూడదు. గ్రామీణ, విద్యావంతులు అంటే చతురస్రం, వృత్తం లోపల మాత్రమే ఉండాలి. దీర్ఘచతురస్రంలో లేకుండా వృత్తం, చతురస్రంలో ఉండే సంఖ్య '2'. కాబట్టి ఓటర్లుకాని గ్రామీణ విద్యావంతుల సంఖ్యను సూచించేది: 2.

**రచయిత: జె.వి.ఎస్. రావు**

www.eenadupratibha.net
www.eenadupratibha.net